సుప్రసిద్ధ మహౌషధ
ఆయుర్వేద బాల్సిల్
ఔషధములు లభించును
కేటలాగు నిలబడ ఉచితం
సర్వ మహావ్యాధులకు
ప్రత్యేక చికిత్స
జి.వి.రెడ్డి & కో గోపాలపురం
REGD తూ.గో.జిల్లా.

Regd. M. No. 1118

సంపుటం 46 సంచిక 357

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 30-3-1960 THE ANDHRA PATRIKA - MADRAS 8 పుటలు 7 నయాపైసలు

1895 నుండి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

దక్షిణాఫ్రికాలో పెద్ద పెట్టున ఆఫ్రికన్ ప్రజల తిరుగుబాటు

పర్ సెస్టర్‌లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, చర్చీలు పోలీసుల ఇళ్లు దగ్ధం

కేప్‌టౌన్, జోహాన్స్‌బర్గ్‌లలో అల్లర్లు: పోలీస్ కాల్పులవల్ల అనేకులకు గాయాలు

కేప్‌టౌన్, మార్చి 29: ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ ఆదేశం ప్రకారం నిన్న దేశమంతటా శోక దినం జరిపే సందర్భంలో, దక్షిణాఫ్రికా రాజధానియైన కేప్‌టౌన్‌లోనూ, జోహాన్స్‌బర్గ్ సమీపాన మూడు పట్టణాలలోనూ ఆఫ్రికన్‌లు పెద్దపెటున తిరుగుబాటు చేశారు. ఆ ప్రజలపై పోలీసులు లాఠీ, బాష్పవాయువు ప్రయోగించడమేకాక కాల్పులు కూడా జరిపారు.

కేప్‌టౌన్‌కు 60 మైళ్ళలోని పర్ సెస్టర్ పట్టణంలో జన సమూహంటూ (ఆఫ్రికన్) పోలీసుల ఇళ్ళను పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను, అన్ని చర్చీలను తగులబెట్టివేశారు.

కేప్‌టౌన్‌లో బస్సులమీద, కార్లమీద రాళ్ళు రువ్వారు. పోలీసులు హెచ్చరికగా కాల్పులు జరిపారు. బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీలతోనూ, తుపాకీ మడమలతోనూ దాడిచేశారు. అనేకమంది గాయపడినట్లు తెలిసింది.

జోహాన్స్‌బర్గ్ అల్లర్లలో ఒక పోలీసు కాన్‌స్టేబిల్ హతమైనాడు. నగరంలో వీర్ విక్రయ శాలలను నష్టం చేశారు. పోలీస్‌శాలలపై దాడి చేశారు. అన్నిచోట్లా అభిజ్ఞా [illegible] దగ్ధం చేశారు.

[illegible] సుమారు 60 మైళ్ళు [illegible] ఈ ఆఫ్రికన్ పట్టణం [illegible] నిన్న రాత్రి బంటూ [illegible], పాఠశాలలు, చర్చీలు [illegible] ప్రభుత్వ కార్యాలయాలను తగులబెట్టారు. ఆఫ్రికన్ జాతీయులను తెల్లవారు 'బంటూ'లుగా వ్యవహరిస్తారు.

ఈ [illegible] ఉక్కుగా దహనకాండను గమనించిన పోలీసులు జిల్లా కమాండెంట్ మేజర్ టి కె క్రాస్ గత రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఇట్లా దగ్ధమైపోయిన చర్చీలలో డచ్ రిఫారమ్‌డ్ చర్చి, కాథలిక్ చర్చీలు కూడా ఉన్నాయి.

ఇంకా ఆఫ్రికన్ పోలీసుల ఆగడు. తి అవివాహితుల వసతి గృహాలు కూడా తగులబడి పోయాయి.

పోలీస్ కాల్పులు

పరిసరాల్లో భాగంలో నిన్నరాత్రి తీవ్రమైన గందరగోళం చెలరేగింది. బస్సులపై, కార్లపైన రాళ్లు రువ్వుతున్న జనసమూహాన్ని చెదరగొట్టటానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

గ్రాండ్ పెరేడ్ పైదానం వద్ద ప్రదర్శనలు జరుగుతున్న దాదాపు పదివేలమందిజనాన్ని వెళ్ళిపోవలసినదిగా హెచ్చరిస్తూ పోలీసులు మొదట గాలిలోకి కాల్పులు జరిపారు.

మరణించినవారు గాని గాయపడినవారు గాని చాలామంది దాకా ఉన్నట్లు తెలిసింది గాని వివరాలు మాత్రం ఇంకా అందలేదు.

జోహాన్స్‌బర్గ్ సమీపంలోని మరుగు 8 ఆఫ్రికన్ పట్నాల్లో గూడా ఇదే విధంగా అల్లరులు చెలరేగినట్లు తెలియవచ్చింది. వాటిలో కెవిడం ఒక్క ఆఫ్రికన్ పోలీసు అయిదారు మరణించి ఉంటాడని ఇంకా అనేక మంది కాళ్ళు గాయపడినట్లు వార్తలు వచ్చాయి. జోహాన్స్‌బర్గ్‌కు పైభాగాన వున్న ఆపట్నాలు మూడింటిలోను పురపాలక సిబ్బందిని చేత రాజీనామా చేయించి తిరగబడినట్లు తెలిసింది. దక్షిణాఫ్రికాలో ప్రధాన జాతీయ పక్షాలు- జాతీయ కాంగ్రెస్ పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్ రెండింటినీ చేయరాదని అనుమతిస్తూ ఇటీవల ప్రభుత్వం మొదటి ఓ బిల్లును మొదటి పార్టీ చదవడం ముగిసగానే పలువోట్ల కొత్త గందరగోళాలు బయలుదేరాయి.

మొదటిరోజుదాటాక పోలీసులు కాల్పులు జరిపి చేశారు. ఇక్కడ ఇద్దరు ఆఫ్రికన్ యువకులు మరణించారు. మెడోలాండ్స్ పట్నంలో కూడా ఇద్దరు పోలీసు కాల్పులకు ఇదేవిధమైన దాడికి గురి అయింది.

ఇక ఆర్లాండో పట్నంలో పాత ఆఫ్రికనియులు చెలరేగి జోహాన్స్‌బర్గ్ ఫ్యాక్టరీలలోను అక్కడ పనిచేసే రైళ్లలో ఇళ్లకు తగిలించిన ఆఫ్రికన్ జెండాపై రాళ్లురువ్వినట్లు తెలిసింది.

మొరాల్, మెడోలాండ్స్ దూరపు కూడా ఆఫ్రికన్ పట్నాలనుండి శ్వేతి, శ్వేతేతర మునిసిపల్ సిబ్బందిని ఖాళీ చేయించారు.

అక్కడి వీర్ కేంద్రాలను తగులబెట్టి, గ్రైళ్లమీద, కార్లమీద రాళ్లు రువ్వారు.

కేప్‌టౌన్ పరిసరాల్లో బస్సులపైన, కారుపైన రాళ్లు గిరవాటం ప్రారంభించిన జనసమూహాన్ని చెల్లాచెదరు చేయటం ప్రారంభించిన జనసమూహాన్ని చెల్లాచెదరు చేయటానికి పోలీసులు, జనంపైకి లాఠీలు ఝుళిపించారు. బాష్పవాయువు ప్రయోగించి, బిలాలతో కొట్టారు జనాన్ని గోదరగొట్టటానికి కాలుసాగ్లు తుపాకీ మడమలతో మోదారు.

అభిజ్ఞాపత్రాల దహనం

కేప్ అంతటా 'శోకదినం'

జోహాన్స్‌బర్గ్, మార్చి 28 గత సోమవారంనాటి పోలీస్ కాల్పుల్లో మరణించిన 71 మంది స్మారకార్థం కేప్ అంతటా ఆఫ్రికను వేడు శోకదినం జరిపారు. ఈ సందర్భంలో వారి ఎత్తో [illegible] తమ అభిజ్ఞాపత్రాలన్నిటినీ చెర్చి పెద్ద దుమ్ముంటే వేశారు.

శుక్రవారం పార్టీలు, లాంగాలలో సెలవు ప్రకటనలకు దారితీసిన ఈ అభిజ్ఞాపత్రాలు దహనకాండ, పట్టణ సూపరింటెండెంటు కార్యాలయానికి కొద్దిగజాలదూరంలోనే జరిగింది. ఇంగులో 20 మంది ఆఫ్రికను పట్టుకున్నారు.

ఆఫ్రికా ప్రాంతాలలో ఆఫ్రికను పనులలోకిపోకుండా గైడు హాజరు అయినట్లు వార్తలు వచ్చాయి. పనిలోకి పోతున్న కొందరు ఆఫ్రికనుపై జరిగిన దాడిలో ఒక రైల్వే కార్మికుడు చనిపోయాడని ఆఫ్రికనులు గాయపడ్డారని పర్ ఎస్టేట్ పోలీసులు తెలియజేశారు.

విధులలోని అధికారులను తప్పించుకుంటూ పోలీసులు లారీలలో గస్తీ తిరుగారు.

లాంగాలో గత పోయినారం జాతీయ పోలీస్ కాల్పులలో మరణించిన ముగురు ఆఫ్రికన్ జాతీయులలో పాల్గొనే నిమిత్తం పోలీసు ఆఫీసు ఆ పట్టణం లోకి కాపలాధారిగా వస్తున్నారు.

అభిజ్ఞా పత్రాలను తగులబెట్టాలనీ, తగులబెట్టమని ప్రోత్సహించేవారనీ శోకం చేసినట్లు అవుతుంది కాబట్టి అలాంటి ఆఫ్రికను పోలీసులు బర్తీ తీసుకుంటారని పోలీస్ డిప్యూటీ కమిషనర్ కర్నల్ పీకాన్‌నిక్ చెప్పారు.

ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లుథులీ శోకదినం ప్రకటన చేసారు జాతీయ కాంగ్రెసుకు సంబంధించినంతవరకు పార్టీలో సభ్యులుగా ఉన్నవారిలో ఎవరైనా ఆ శోకదినం నాడు ఆఫ్రికాలో ఆఖరవుతుందనీ, ప్రజలు లేవు మళ్ళీ పనుల్లోకి పోతారనీ పేర్కొన్నారు.

భారతీయుల బస్సుపై రాళ్లు

డర్బన్ సమీపంలోని మిడ్ ఉర్ బ్యాంక్ అనే ఆఫ్రికన్ పట్నంవద్ద ఒక భారతీయుల బస్సుపై రాళ్ళు రువ్వినట్టు, అయితే అది ఎట్లాగో ప్రమాదం పాలగుంటకలిగిందనీ తెలియవచ్చింది. పరిసరంలో శ్వేతేతరులు నడిపే పుతున్న బస్సులన్నీ యథాతథంగా తిరుగుతున్నాయి. భారతీయుల దుకాణాలు మూతపడి ఉన్నాయి. ఇళ్లల్లో నే కూర్చోవలసినదిగా ఆఫ్రికన్‌లు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని చాలా మంది భారతీయులు ఇంటివద్దనే ఉండిపోయారు.

పోలీసులచే కాంగ్రెస్ కార్యాలయాల సోదా

జోహాన్స్‌బర్గ్, మార్చి 28. పోలీసులు నేడు జాతీయ కాంగ్రెసు కార్యాలయాలకు వలి కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు కాంగ్రెసు రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ మాజేబా చెప్పారు.

జాతీయ, పాన్ ఆఫ్రికనిస్ కాంగ్రెస్‌ల నిషేధం: బిల్లు

కేప్‌టౌన్ మార్చి 28: ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ పాన్ ఆఫ్రికనిస్ కాంగ్రెస్‌లను నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన బిల్లును దక్షిణాఫ్రికా పార్లమెంటు నేడు తొలి దశలో ముగిం

(4 వ పేజీచూడుము)

కేంద్ర రిసర్వ్యూ, పౌర వ్యవహారాల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి [illegible] తేదీని హైదరాబాదులో "రవీంద్ర భారతి థియేటర్ నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను, ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిని, మంత్రులు శ్రీయుతులు కె. బ్రహ్మానందరెడ్డి, ఎస్. బి. సి. పట్టాభిరామారావులను కూడా చిత్రంలో చూడవచ్చు.

మదనపల్లి పరీక్షా కేంద్రంపై 400 మంది విద్యార్థుల దాడి

కాపీ కొట్టనివ్వనందుకు ఆగ్రహం: పరీక్షాధికార్లపై రాళ్లు

జిల్లాపరిషత్ హైస్కూలు అస్తి విధ్వంసం

("ఆంధ్ర పత్రిక" విలేఖరి)

మదనపల్లి, మార్చి 28: స్కూల్ ఫైనల్ పరీక్షలలో కాపీచేయ నివ్వనందుకు ఆగ్రహించి, సుమారు 400 మంది విద్యార్థులు కొందరు దుండగులతో కలిసి శనివారం సాయంత్రం జిల్లాపరిషత్తు పాఠశాలపై దాడిచేశారు కొన్ని గంటలసేపు పాఠశాల కిటికీలలో మునిగి తేలింది.

ఈ పేరు ఇక్కడ రెండు కేంద్రాలలో స్కూల్ ఫైనల్ పరీక్షలు జరిగాయి. పరిసరగ్రామాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు. సోమవారంనాడు పరీక్షలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి కొందరు దుండగులు పాఠశాల పరీక్షా కేంద్రాలవద్దచేరి దూరదర్శిణి యంత్రాల ద్వారా ప్రశ్నలకు సమాధానాలు చెప్పి గోలచేశారు.

శనివారంనాడు చివరి రోజు జరిగింది ఆ పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు, కొందరు రౌడీలతోకలిసి జిల్లాపరిషత్తు పాఠశాలపై దాడిచేశారు. పరీక్షాధికారులపై రాళ్ళు రువ్వారు. పాఠశాల తలుపులకు, కిటికీలకు, ఫర్నీచర్‌కు, బల్లలకు తదితర ఆస్తులకు నష్టం కలిగింది. పోలీసులు ఆ సమయంలో అక్కడే వున్నా, పరిస్థితిని అదుపులోకి తేలేకపోయారు పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా మారకుండా నివారించేందుకు పరీక్షా కేంద్రం సీఫ్ సూపరింటెండెంటు శ్రీ పి. రామయ్యచౌదరి ప్రయత్నించారు. కాని జనం ఆయనపై దౌర్జన్యం పాల్పడేందుకు పూనుకునే కన్నా చక్కగా తిప్పి పంపుకున్నారు. ఈలోగా స్థానిక ప్రజలు కొందరు ఉపాధ్యాయులు గురువితినికుంచించి అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వచ్చారనీ, ఉభయ వర్గాల వారి మధ్య "చిన్న యుద్ధం" జరిగిందని తెలిసింది.

ఈ అల్లరి సమస్యా విద్యాశాఖ అధికారులకు తెలియజేయటం జరిగిందనీ రెండు కేంద్రాలవద్ద గోడలకు ప్రదేశించిన పాయకలపై జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఫిర్యాదు కూడా చేశారు.

విజయవాడ, మార్చి 26: జాతీయ కార్మిక కాంగ్రెసు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, ప్రతినిధుల సమావేశం ఎప్రిల్ 8 వ విజయవాడలో జరుగుతుందని శ్రీ వి. జానకిరామయ్య ప్రకటించారు. మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తారు.

పోలీసు కమీషనర్ ఇంట్లో చోరీ

హైదరాబాద్ మార్చి 29. శుక్రవారం రాత్రి పోలీసు కమిషనర్ శ్రీ బి. యస్. కల్యాణరావుగారి ఇంట్లో జరిగిన గొంగతిపని పగలంలో సంచలనం కలిగించింది.

ఎవరో కొందరు వ్యక్తులు గోడల మీదుగున శ్రీ కల్యాణరావు ఇంట్లో ప్రవేశించి రెండు పిస్తోళ్ళను, నగదును, వెలిగించే పరికరాలను ఇంకా మరికొన్ని విలువగల వస్తువులను ఎత్తుకొని పోయారు.

ఇటీవలే పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పగలంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని పోలీసు కమిషనర్ చెప్పారు. క్రైంబ్రాంచి పోలీసులు ఈ సంఘటన గూర్చి తీవ్రంగా దర్యాప్తు సాగిస్తున్నారు.

మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 29. శుక్రవారం రాజ్యసభలో భారత పారిశ్రామిక మంత్రులు చర్చలు ఎంగుకు విఫలమైంది విదేశీయ లేవు ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ లోక్‌సభలో ఒక ప్రకటన చేయనున్నట్లు తెలిసింది.

కోటిటన్నుల ఉక్కు 9½ కోట్లటన్నుల బొగ్గు

తృతీయప్రణాళిక లక్ష్యం సర్దార్ స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28: తృతీయ ప్రణాళికా కాలానికి సుమారు 9½ కోట్ల టన్నుల బొగ్గును, కోటిటన్నుల ఉక్కును, ఉత్పత్తి చేయాలని కేంద్ర ఉక్కు, గనులు, శాఖ ఒక తాత్కాలిక నిర్ణయం చేసింది ఈ విషయం పార్లమెంటు ఉక్కు, సలహాసంఘ సమావేశంలో మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటించారు.

ఆయన ఇలా అన్నారు:

ఉక్కు, బొగ్గు, లిగ్నైట్ లకు ఖచ్చితమైన కోటాలు తృతీయ ప్రణాళిక పూర్తి అవసరాలను బట్టి నిర్ణయమవుతాయి. ఉక్కు, బొగ్గు, ఉత్పత్తికి లక్ష్యాలు విడిగా నిర్దేశించలేము. కనుక పై నిర్ణయాలు తాత్కాలికంగా చేశాం."

"తృతీయ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి. అవసరాలను బట్టి నిర్ణయమవుతుంది. అందుకని తాత్కాలికంగా కోటి టన్నులు లెక్కవేశాం. ప్రభుత్వ రంగంలో గల ఉక్కు పరిశ్రమల విస్తరణ, బొకారోవద్ద నాలుగవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంద్వారా ఇది సాధ్యం చాలా వున్నది. బొకారోవద్ద ఫ్యాక్టరీ నిర్మాణానికి శరవేగంతో జరిపించే సిబ్బంది, సంపదలను వినియోగించుకోవటానికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నాం. భారతి పాంకేతిక నిపుణులే అవసరమైనవి గురించిన ప్రాథమిక దర్యాప్తు మొదలు చేశారు. వారి నిపుణతకై ఎదురు చూస్తున్నాం."

'గుర్కా ఇనుము పరిశ్రమలో గిరాకీ క్రమంగా హెచ్చుతున్నది."

"వాపసీల నిర్మాణంలో జాప్యం సంభవించి విమర్శలు వస్తున్నాయి అనుకున్న ప్రకారం నిర్మించటానికి ప్రయత్నాలు చేయాలి వచ్చాం. వాపసీ ప్రాముఖ్యం గుర్తించకపోలేదు. అందుకనే దుర్గాపూర్‌లో ఒక వాపసీ నిర్మాణం తలపెట్టాం."

గనులు, చమురు, శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయా ప్రసంగిస్తూ జిల్లాలో డీజిల్ నూనె వాడకం తగ్గించడానికి, దానిపై సుంకం, విధించామన్నారు పెట్రోలు-డీజిల్ వాడకంలో ఎక్కువ గనులు వస్తున్నందున, దాని వాడకాన్ని తగ్గించడానికి ఈ చర్య తీసుకున్నామని చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో ఇంకా ఇంధనమే ఎక్కువగా వుండగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రసాయనిక చమురు నిపుణులు ప్రమాదంలో మరణించిన విషయం ప్రస్తావిస్తూ అటువంటి స్థలాలలో కొందరి పారిపాట్లకు [illegible]

భాయీ సాబ్

మనకోరిక ఒకటే మిత్రమా! అనలు జీతం 250 కి మించవనవరంలేదు వుండడానికికొంపకిరవి ఉచితంగా ఎలాగూ ఇస్తూనే ఉన్నారు. దానితోపాటు వచ్చిపోయే అతిథులను సత్కరించడానికి ప్రతినెలా గు 500 లు, వాహనసౌకర్యానికిగాను గు 200 లు పైన ఇస్తేచాలు; పిల్లల చదువు సంధ్యల ఖర్చు దాదాపు బిల్లు ఆఫీ తరిస్తేనే బాగుగా వుంటుంది.

ఇటీవల ప్రమాదాలు జరగడం సహజమే వస్తాయి కిమెంటు వాసిరకం అయినందున ఈ ప్రమాదం జరిగింపెన్న వాదనలను, వార్తలను, శ్రీ మాలవీయా ఖండించారు. ఇదివరకు ఖనిజాల అన్వేషణ త్రిత్వకిగా కూడా బాగానే సాగుతోందని వామనిచ్చారు. మాంగనీసు వాడకం అమెరికాలో తగ్గినవి. పైగా వారి దృష్టి ఇప్పుడు దక్షిణం ఆఫ్రికా మార్కెట్లపై పడిందని, ఎలా వున్నా చివరకు మేలుగడం మాంగనీసు అమ్మవలసి వస్తుందనే వాగు కొంటారని ఆశిస్తున్నామని తెలిపారు.

మంత్రికి కూడా మంచినీళ్లు దొరవే!

ఒంగోలు, మార్చి 29. పట్టణంలో మర్కనీరు దొరకటం చేత జనం పూరుపదలి పోతున్నారు కూడాను.

"అయిలా మీరువచ్చారు కాబట్టి ప్రత్యేకం మీకోసం ఇక్కడకు 3 మైళ్లలోనున్న పెహూరునుంచి కాస్త నీళ్ళు తెప్పించాం."

ఈ విషయం శ్రీ కొండా నారపరెడ్డి మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డికి నిన్న మాటలో మాటగా చెప్పారు (స్వ వి)

రవాణామార్గాల అభివృద్ధికి ఎక్కువ కేటాయించాలి

ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 27 రహదార్ల అభివృద్ధి, రేవు, జలమార్గాలద్వారా రవాణా అభివృద్ధి తృతీయ ప్రణాళికా కాలంలో ఎక్కువగా కేటాయించాలని ప్రణాళికా సంఘానికి రవాణా అభివృద్ధి సంఘం లేఖ విజ్ఞప్తి చేసింది. కేంద్ర రవాణామంత్రి శ్రీ సుబ్బరాయన్ ఆధ్యక్షతన సమావేశం జరిగింది.

ప్రస్తుతం రవాణాకు గా. 250 కోట్లు. ఈ మొత్తం రవాణాకు 18 కోట్ల ప్రణాళికా సంఘం కేటాయించి వున్నది.

అంతపురం రాయదుర్గం రాయదుర్గం చిన్న సుంకాల విధానంగా కేటాయించవలసిన పరిస్థితి ఏర్పడింది ఒకే పారిశ్రామిక విధాన పత్రికలు, పన్నుల పథకాలు పరస్పర విధానానికి ఆమోదం తెలిపింది కోస్తా రవాణాకు ప్రత్యేకం ఒకశాఖ పత్రికలలోనూ వుండాలన్న సూచనా సంఘం సూచనను దృష్టిలో ఉంచుకొని త్రివేండ్రం పాయింట్ కోచిన్, కాండ్ల నౌకాశ్రయాలకు కోస్తాలకు ప్రత్యేక విధానం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పశ్చిమ కోస్తాలలో ఓడరేవులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పశ్చిమ రవాణాకు సహకారసంఘాలు ఏర్పడి చాలవన్న కొన్ని ఆలోచించాలి. బొంబాయి, కలకత్తా, మద్రాసు, కలకత్తా కేంద్రాలలో ప్రయోగాత్మకంగా సమావేశాలు నిర్వహించాలని అభిప్రాయపడింది.

భారత దేశానికి నాసర్ ప్రయాణం

కెయిరో, మార్చి 29. అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు కమాల్ అబ్దుల్ నాసర్ ఈ వదయం విమానంలో భారత దేశానికి బయలు దేరారు.

అపూర్వ చింతామణి అడుగిన మూడవ ప్రశ్న
ఈ ముగ్గురు పుత్రులకు పరియైన సమాధానాలు చెప్పలేక, 999 మంది రాజకుమారులు బలి అయ్యారు ఈ అపూర్వ ప్రశ్నల అంతరార్థం గ్రహించిన ఘనత మీకు దక్కాలంటే!
మోడరన్ థియేటర్స్ వారి
సహస్ర శిరచ్ఛేద
అపూర్వచింతామణి
ఏప్రిల్ 1 వ తేదీ విడుదల

లక్ష్మీ స్నోప్ అంబర్ నెం 1. బెస్ట్ క్వాలిటీ
N.K. SUBBIAH SETTI & SONS KOKILA BUILDING BANGALORE-2

అధికార వికేంద్రీకరణద్వారా గ్రామస్వరాజ్యస్థాపనకు కృషి

సర్వోదయ సమ్మేళనంలో అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి వివరణ

సేవాగ్రామం, మార్చి 27: అధికారాన్ని క్రమంగా వికేంద్రీకరించటం ద్వారా స్వరాజ్యాన్ని గ్రామప్రాంతాలకు తీసుకుపోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు సర్వోదయ సమ్మేళనంలో చెప్పారు. ఆంధ్ర, రాజస్థానీలలో ప్రవేశపెట్టిన "పంచాయతీరాజ్"ను ఈ సందర్భంలో పేర్కొన్నారు.

నేడు సమావేశం రెండవరోజు. ఇవ్వాళ ప్రసంగించిన వారిలో ముఖ్యులు శ్రీ జయప్రకాశ్, శ్రీ అన్నా సాహెబ్ సహస్రబుధే, శ్రీ సిద్ధరాజ్ ధాబా, శ్రీ సంజీవరెడ్డి.

సర్వోదయ నాయకుల గత తొమ్మిదేళ్ల కృషిని శ్రీ శాస్త్రబుధే సమీక్షించారు. భూసమస్య సంతృప్తికరంగా పరిష్కారమయ్యేవరకు దున్నేవానికే భూమి సంక్రమించే దాకా భూదానోద్యమం సాగుతుందని చెప్పారు. శ్రీ జయప్రకాశ్ మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు అమలుపర్చి ప్రజలు, ముఖ్యంగా విద్యావంతులు గ్రామస్తులు కనబడకుండుకు విమర్శించారు.

ఎక్కడో పైన ఒకటిరెండు గొప్ప టెక్నికల్ అభివృద్ధి వ్యవహారాలు కదలికపైన ఆశపడి ఆధారపడి ఉండటం చాలదని, ప్రజలలో ఉత్సాహం పుట్టకపోతే దేశం గొప్పపనులు సాధించలేదని అన్నారు. రాజకీయాలు పార్టీలు జాయపనులు, ప్రజలలో ఉత్సాహాన్ని నింపివేస్తున్నారని, వారికి వోట్లకొడవటానికి మరొకటి తోచనిది విమర్శించారు. శ్రీ నెహ్రూవంటి గొప్పవ్యక్తి మనకు పెద్దగావుండటం అదృష్టమే అయినా, మనలో చొరవ, శ్రద్ధలేదని ఆయన ఇంటరిగా ఏమీ సాధించలేదని చెప్పారు. గాంధీచే పండేకాన్ని భారతీయుల నురచి పోతున్నారని విచారం వెల్లడించారు. శ్రీ సిద్ధరాజ్ ధాబా గ్రామస్వరాజ్యం నిర్వచించారు.

సమ్మేళనం ముగింపు

సేవాగ్రహం, మార్చి 28. మూడు రోజులుగా జరుగుతున్న సర్వోదయ సమ్మేళనం నేటితో ముగిసింది. గాంధీజీ సిద్ధాంతాలను అవగాహన చేసుకుని తిప్పుకుంటూ సవరణతో నిర్మాణానికుంగుకు రావలసిందిగా యువకులు సమ్మేళనం అధ్యక్షులు శ్రీ ఆచార్య హరిహర్ దాసు ఒక విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు సమావేశంలో శ్రీ రామచంద్రన్ మాట్లాడుతూ సర్వోదయ కార్యక్రమాలు శాంతిసేనకార్యక్రమాన్ని స్వీకరించాలని సూచించారు.

సర్వసేవా సంఘం ఒక ప్రకటన చేసూ దేశం నేడు దుర్గోన్న సమస్యలను మానవతా దృష్టితో శాంతియుతంగా పరిష్కరించుకోగలమన్న నమ్మకభావం వెల్లడించింది. విద్యావ్యాప్తి, పన్నుచెల్లింపు, ద్వారా ప్రజలలోను సాంఘికంగాను మార్పులు తేవలని శ్రీ కొండ్రావుగారు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

వార్తా పత్రికల యాజమాన్యం

ప్రభుత్వానికి పత్రికా రచయితల విజ్ఞప్తి

పాట్నా, మార్చి 28. వార్తా పత్రికల యాజమాన్యం క్రమేపీ ఎక్కువ కొందరి చేతుల్లోకి కేంద్రీకృతమౌతున్నందుకు ప్రత్యేక ప్రయోజనాలకోసం వాటిని గుర్తించి నియోగపరచ ప్రయత్నం జరుగుతున్నందుకు భారతి పత్రికా రచయితల ఫెడరేషన్ ఆంధ్రాలోని వ్యాకరణస్తు, 8 వ వార్షిక మహాసభలో తీర్మానించింది.

ప్రస్తుతం జాయింట్ స్టాక్ కంపెనీల యాజమాన్యం నుండి వార్తా పత్రికలను గప్పించి, ప్రెస్ కమీషన్ సిఫార్సు మేరకు ప్రజాసంస్థలను, సహకార సంఘాలను వార్తాపత్రికల నిర్వహణకోసం ఏర్పాటుచేయాలని శాసనం చేయవలసి ప్రభుత్వం పార్లమెంటుకు ఈ మహాసభలో విజ్ఞప్తి చేశారు. ఇటువంటి శాసనం చేసేవరకు, పత్రికా స్వాతంత్ర్యం ఎండమావులవంటిదేనని ప్రజాస్వామ్యం జరుగుతుందని పొగుకుండా ముప్పు ఘటిల్లగలదని హెచ్చరించారు.

మహాసభకు, భారతి పత్రికా రచయితల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. వి. పాలే అధ్యక్షత వహించారు.

ప్రెస్ కమీషన్ సిఫార్సులను పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించి ఉన్నప్పటికీ, న్యూస్ ప్రింట్ కోటాయింపు ఖర్చుల పంపిణీ ధన సహాయం, ప్రభుత్వ ప్రకటనల కోటాయింపు టెలిప్రింటర్ సౌకర్యాలు, యంత్ర దిగుమతి లైసెన్సులు ఇవ్వడం, ఈ మొదలైన తదితర విషయంలో ప్రభుత్వ వైఖరి, వార్తా పత్రికలు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవడానికి తోడ్పడుతున్నదని ఈ తీర్మానంలో విమర్శించారు. పత్రికారంగం సమగ్ర అభివృద్ధికి, వార్తలు నిరాటంకంగా సరఫరా అవడానికి ప్రభుత్వం, పత్రికల యాజమాన్యంలో గుత్తస్వామ్యం పెరగకుండా సంబంధ సంస్థలలోనే, ఇటువంటి సౌకర్యాలు ఇవ్వాలి. ప్రభుత్వం చేయవలసిన కనీసమైన పని ఇది అని విజ్ఞప్తి చేశారు.

ఉపకార వేతనాలకు లేదా వ్యాపార సంస్థకు అనుబంధంగా, వార్తసంస్థను ప్రారంభించడానికి సౌకర్యాలు ఇవ్వబోమని, పార్లమెంటులో సమాచార శాఖమంత్రి పదే పదే హామీ ఇచ్చినా, గొలుసుకు తిలులు రెండువార్తాపత్రికల సంస్థకు ఎక్కువ ప్రమేయం ఉన్న ఒక వార్తా సంస్థకు ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించింది. వెంటనే ప్రభుత్వం ఈ అనుమతిని రద్దుచేయాలని అని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

పి. టి. ఐ. పబ్లిక్ కార్పొరేషన్‌గా మార్చాలని ప్రెస్ కమీషన్ సిఫార్సును భారతి ప్రభుత్వం పార్లమెంటు ఆంగీకరించినతరువాత కూడా, ఇట్లా రెండు గొలుసుపత్రికా సంస్థలకు యాజమాన్యం ఉండేట్లు కొత్త వార్తా సంస్థను ప్రారంభించడానికి ప్రభుత్వం ఎలా అనుమతించిందో అర్థం కావడం లేదని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ విషయం ప్రజలకు వివరించేయడానికి దేశవ్యాప్తంగా ఉద్యమం నడపాలని, అధీనసంస్థలకు మహాసభ ఆదేశించింది.

ప్రెస్ కమీషన్ సిఫార్సు మేరకు వెంటనే ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి ఈ విషయంలో ఫెడరేషన్ పూర్తిగా సహకరిస్తుందని మహాసభ తీర్మానంలో కోరారు. ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు గురించి సమాచారాన్ని సంతృప్తి కలుగుకోడానికి అధ్యక్షునికి అధికారమిచ్చారు.

కార్యనిర్వాహక వర్గంలో ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. వరదరాజం అధర్ చెలమ, ప్రధాన కార్యదర్శిగా ఎం. జర్. పులప్పా (బొంబాయి) కోశాధికారిగా ఆర్. వి ఉపాధ్యాయను అధ్యక్షులు నియమించారు.

పునర్నిర్మాణం అవసరమని విజ్ఞప్తి

పాట్నా, మార్చి 26: వార్తా పత్రిక పరిశ్రమను పునర్నిర్మించడానికి రాజకీయ పార్టీలు ప్రజలు ఉద్యమం లేవదీయాలని, భారతి పత్రికా రచయితల ఫెడరేషన్ వార్షిక మహాసభలో, ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. వి. పాలే విజ్ఞప్తి చేశారు.

"ప్రభుత్వము ప్రజలు బహుకించితే పత్రికా పరిశ్రమలో పాతుకొనిపోయిన వారు స్వార్థ ప్రయోజనానికి ప్రజలను ప్రచారానికి బలీయమైన సాధనంగా ఉన్న పత్రికలను గుప్పనియోగం చేసే అవకాశం లభిస్తుంది. అది నిజంగా దురదృష్టం."

"పత్రికా రంగంలో గుత్తస్వామ్యం చేకూర్చుకోవాలనే మన ప్రభుత్వం ప్రజలు తున్నందున పత్రికల యాజమాన్యం విషయాన్ని పార్లమెంటు ప్రభుత్వం పునఃపరిశీలించాల్సిన సమయం వచ్చింది. వార్తలు పత్రికా భాగాలు ఎవరి చేతుల్లో పత్రికలు ఉండటం సోషలిస్టు సమాజస్థాపనకు విఘాతకరం" అని శ్రీ పాలే హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు చేయకపోవడం పుట్టలనుబట్టి ధర నిర్ణయించే పద్ధతి ప్రవేశపెట్టవలసిందుకు ఆలోచన విచారం ప్రకటించారు. చాలా కాలంగా జరుగుచేసూ వచ్చిన ప్రెస్ కౌన్సిల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

పి. టి. ఐ వార్త సంస్థను, ప్రెస్ కమీషన్ సిఫార్సుల ప్రకారం పునర్నిర్మాణం చేయాలని సూచించారు.

త్వరలో పెరగబోయే సహకార పద్ధతిన మరో రెండు దినపత్రికలు-డెయిలీ డిస్పాచ్, వజ్రమణి-మద్రాసునుండి వెలువడుతున్నాయని శ్రీ పాలే వెల్లడించారు. అలవాటుగా ప్రయోగపత్రికా సహకారపద్ధతిన-తో వెలువుంచే వెలువడుతోంది. బొంబాయిలో కూడా ఇలాంటి ప్రయత్నమే జరుగుతున్నది. సహకార పద్ధతిన పెట్టే పత్రికలకు పత్రికా రచయితలు అన్నివిధాల సహాయపడాలని అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

మా ఖాతాదార్లకు మిత్రులకు

మా హృదయపూర్వకమైన

రంజాన్ అభినందనలు

బుహారీ హోటల్స్

మద్రాసు.

పెండరు నోటీసు

గుడివాడ మునిసిపల్ కమిషనరు గారికి, కార్పొరేషన్ పామర్రు పట్టణ వేయబడ్డ, పీలు వేసిన పెండర్లు 5-4-60 తేదీన పా॥ 4 గంటలకు లేక అంతకు ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి. పెండరు ఫారములు కొనవలసినవారు ఫారము 1కి॥ రు. 2 వంతున చెల్లించి మునిసిపల్ ఆఫీసు గుడివాడ, వారినుండి, ఆఫీసు పనిదినములలో పొందవచ్చును.

అబ్దుల్ కరీమ్‌ఖాన్,
మునిసిపల్ కమిషనరు, గుడివాడ

వేలం నోటీసు

శ్రీ బాపట్ల భావనారాయణస్వామివారి దేవస్థానం తాలూకు గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా పెదపాడు గ్రామంలోని యీ దిగువ నుదహరించిన పర్వ నెంబర్ల తాలూకు యు 11-90 సెంటు కరీ మాగాణిభూమిని H R & C E. కమీషనరుగారి ది 1-5-59 నల నెం. 112 రు ఆర్డరు ననుసరించి, అలపాడు గ్రామంలో గ్రామముపబు కచ్చేరిక్షేత్ర ది14-4-60వ మధ్యాహ్నము గం 2 లకు అనిసెంటు కమీషనరుగారి సమక్షము బహిరంగ వేలములో విక్రయింపబడును. రు 500/-ధరాలకు కట్టివవారి పాటపాడటకు అర్హులై యుంగురు. తక్కిన వేలం షరతులు పాటకొలమందుగాని, యీలోగా యీ క్రింది విలాసమువారివల్లగాని తెలిసికోవచ్చును.

గ్రామం పేరు.	పట్టా	స. నెం.	విస్తీర్ణము
అలపాడు గ్రామము.	318	294/8	యు 2-58 సెంట్లు
తెనాలి తాలూకా,	,,	205	3-44
గుంటూరుజిల్లా,	,,	206	3-48
	,,	207/8	2 40

ది 14-3-60,
బాపట్ల.

బాపట్ల వెంకటచలపతిరావు,
మేనేజింగ్ ట్రస్టీ.
శ్రీ భావనారాయణస్వామివారి దేవస్థానం, బాపట్ల.

శ్రీ విజయగోపాల యాత్రా స్పెషల్ - ఇంజరం వారి

(సంపూర్ణ ఉత్తరదేశ బదరీ, కాశ్మీరు, పంచద్వారకలతో) 7000 మైళ్లు

50 క్షేత్రములు, 70 రోజులు 1-5-60 తేదీ విశాఖపట్నం, రాజమండ్రి నుండి, పగలు గం॥ 11 లకు, బయలుదేరును. రెండుపూటలు భోజనంతో III తరగతి టిక్కెట్టు.
... రు. 280/- (కింగిలు సీటు)
... రు. 380/- (డబులు సీటు)
బారికీగాని, కాశ్మీరునకుగాని అదనము రు. 60/-
సీటుకు అడ్వాన్సు రు. 40/-

20 క్షేత్రములు, 25 రోజులు 30 4 60 తేదీ పగలు 11 గం॥ లకు రాజమండ్రి నుండి బయలుదరును. రెండు పూటల భోజనంతో III తరగతి టిక్కెట్టు.
... రు. 160/- (కింగిలు సీటు)
... రు. 225/- (డబులు సీటు)
... సీటుకు అడ్వాన్సు రు 35/-

మాకు యింతవరకు సుమారు 20 సం॥ రములు అనుభవముకలదు. మా యాత్రా స్పెషలులో, యిదివరలో మంచి అనుభవములు, పంట బ్రాహ్మణులచే, అతి శుభ్రముగాను, రుచిగాను, మడిగాను వంటలు తయారుచేయించి, వర్ణాశ్రమ ధర్మములు ననుసరించి భోజనము ఏర్పాటుచేయబడును.

యాత్రీకులను, సక్రమముగా యాత్రచేయించుటకై, అనుభవముగల గైడులుందురు. మా యాత్ర స్పెషలులో, యాత్ర చేసినవారి చేతులు, మా ప్రత్యేక ఏర్పాటును, పరుపాయములు, కొనియాడి, మాకు యోగ్యతాపత్రములనుకూడ యిచ్చియున్నారు.

ఆశాభంగములేకుండ, అడ్వాన్సును, M. O. ద్వారా పంపిగాని, స్వయముగాకట్టిగాని, తమ సీటును రిజర్వు చేసుకొనగోరినామ ప్రతివారు రాత్రుయందు నిద్రించుటకు తగిన ఏర్పాటులేదు.

వివరములకై, మా ప్రోగ్రాముకొరకు త్వరలో వ్రాయండి, తక్కువసొమ్ముతో ఎక్కువ క్షేత్రములను యాత్ర చేయించుట మా ముఖ్యోద్దేశ్యము. ఇది గమనించవలెనుచున్నాము

మేనేజరు: పోలంకి నరసింహశాస్త్రి, ఇంజరం, కాకినాడతాలూకా, తూర్పుగోదావరి

క్రీడారంగం

వెస్ట్ ఇండీస్ 2 వికెట్లకు 150

ఇంగ్లండుతో ఆఖరి క్రికెట్ టెస్ట్

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ (ట్రినిడాడ్); మార్చి 28; ఇంగ్లండుతో ఇక్కడ సాగుతున్న అయిదవ (ఆఖరి) టెస్టులో మూడవరోజు నేడు ఆటముగిసేసరికి వెస్ట్ ఇండీస్ జట్టు రెండు వికెట్లనష్టానికి 150 పరుగులు చేసినది.

పాటర్సన్ 61 పరుగులతోను, వాల్కాట్ 34 పరుగులతోను బాట్ చేస్తున్నారు.

ఇంగ్లండుజట్టు మొదటి ఇన్నింగ్సులో 333 పరుగులకు అవుటు అయినది.

డేవిస్ కప్ టెన్నిస్

సింహళ, భారతదేశాల పోటీ

కొలంబో, మార్చి 28 డేవిస్ కప్ టెన్నిస్ టోర్నమెంటు తూర్పు మండలం మొదటి రౌండులో సింహళ భారతదేశాల జట్లకు సింహళం లాన్ టెన్నిస్ సంఘం కోర్టులలో ఎప్రిల్ 2, 3, 4 తేదీలలో పోటీ జరుగుతుంది.

ఎప్రిల్ 1వ తేదీని భారతజట్టు గౌరవార్థం విందు జరుగుతుంది. ఆవందర్భంలో సింహళం ప్రధాని శ్రీ సిడ్నీ బీనా బాయట్ (డా) నిర్వహిస్తారు.

ఈ పోటీలో సింహళం తరపున బి. పీటర్ (కెప్టెన్), డి. డి. ఎన్. సెల్వరాజ్ పాల్గొంటారు.

భారతజట్టు: పద్మనాభం (కెప్టెన్), రామనాథన్ కృష్ణన్, జైదీప్ లాల్.

దక్షిణ మండలం

హాకీ జట్టు గెలుపు

మద్రాసు, మార్చి 29. ఇక్కడి మెరీనా మైదానంలో గత పాయంకాలం జరిగిన ఎగ్జిబిషన్ హాకీ పోటీలో దక్షిణ మండలం జట్టు 4-1 గోల్సుతో మద్రాసు హాకీ సంఘం జట్టును ఓడించినది.

దక్షిణ మండలం బృందం చాలా సమర్థంగా ఆడి విజయం సాధించారు. ఫార్వర్డ్సులో జబ్బార్, మన్నూస్, సూపర్వైజర్ విశేషమైన వేగం ప్రదర్శించి గోలుచేయడానికి అవకాశాలు కల్పించుకొన్నారు.

దక్షిణమండలం తరపున ప్రథమార్థంలో మూర్తి ఒక గోలు, ఉత్తరంలో మన్నూవ్. సూపర్వైజర్ రంగదాస్ తలో ఒక గోలు చేశారు. సుద్రాసు పక్షాన ఎడ్వర్డ్స్ ఒకగోలు చేశారు.

తూర్పు మండలానికి 'బాబు' నాయకత్వం

లక్నో, మార్చి 28. బొంబాయిలో ఎప్రిల్ 1వ తేదీనుంచి జరిగే అంతర మండల హాకీ టోర్నమెంటులో పాలొనే తూర్పు మండలం జట్టుకు కువ్వర్ దిగ్విజయ్ సింగ్ (బాబు) నాయకత్వం వహిస్తారు. ఈ జట్టులో "బాబు"ను కలుపుకొని అయిదుగురు ఒలింపిక్ ఆటగాళ్ళు ఉన్నారు.

తూర్పుమండలం జట్టుకు ఈ దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు:

లక్ష్మణ్, శ్యామ్‌లాల్, శాంతారాం, ఆర్. ఎస్. జెంటిల్, తపస్వర్, పి. జగజీత్, హరికిషన్, రతి ఇన్బల్ సింగ్, కౌబ, దిగ్విజయ్ సింగ్, అన్వర్, బలబీర్ సింగ్, ప్యారా సింగ్, యూసుఫ్‌సింగ్, మహమ్మద్ సింగ్.

ఉత్తర మండలంజట్టు ఎన్నిక

పాటియాలా, మార్చి 28: ఆంతర మండలం హాకీ టోర్నమెంటులో పాల్గొనే ఉత్తరమండలం జట్టుకు ఈ దిగువ సూచించిన ఆటగాళ్ళు ఎన్నికైనారు:

రాజకుమార్. డోగ్రా (పంజాబ్) బాలకిషన్ సింగ్, బక్షీసింగ్, ఉధారీ, చిరంజీవ్ సింగ్, గురుదేవ్ సింగ్ హర్బక్ష్ సింగ్, హరజీత్ సింగ్ డోగ్రా (పర్వీన్ కుమార్) మైఖేల్, జస్వంత్ సింగ్, జోగేందర్ సింగ్, కరపాల్ సింగ్, భోలా, స్వరూప్ సింగ్.

కణ్ణనూరు జట్టు గెలుపు

త్రిచూర్, మార్చి 28:—భవానీ మెమోరియల్ గోల్డ్ ట్రాఫీ ఫుట్ బాల్ టోర్నమెంటులో ఈ వేళ కణ్ణనూరు బదర్స్ క్లబ్ జట్టు 4-2 గోల్సుతో తంజావూరు యంగ్ స్టర్స్ ఫుట్ బాల్ సంఘాన్ని ఓడించి రెండవ రౌండు చేరుకొన్నది.

కణ్ణనూరు పక్షాన హమీద్ మూడు గోల్సు, చిదాపండన్ ఒకగోలు, తంజావూరు తరపున జయరాం, అమల్ రాయ్ చెరో గోలు చేశారు. హమీద్ 'హాట్ ట్రిక్' సాధించారు.

నిన్న క్వార్టర్ ఫైనల్ రౌండులో బి. యన్ రైల్వే (కలకత్తా) జట్టుకు, బెంగుళూరు రిక్రియేషన్ క్లబ్ పై జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయ పక్షాలవారు చెరో మూడు గోల్సు చేశారు.

బెంగుళూరు జట్టులో పెంటిరీ ఫార్వర్డు వాఫీజ్, కలకత్తా జట్టులో ఒలింపిక్ ఆటగాడు బిరహోల్, పెంటిరీ ఫార్వర్డు అప్పలరాజు గొప్పగా ఆడినారు.

బి. ఎన్ రైల్వే తిరుపున అప్పలరాజు రెండు గోల్సు. బిరహోలు ఒక గోలు ఆర్మీ చేసి పర్యటిస్తున్న వాఫీజ్ రెండు గోల్సు, రెండు ఒక గోలు చేశారు.

అమరినాథ్ జట్టు పాకిస్తాన్ పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 28. లాలా అమరినాథ్ ఎన్నుకొన్న భారత క్రికెట్ జట్టు పాకిస్తాన్‌లో పర్యటన ప్రారంభించేదని పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. హుస్సేన్ కోరికపై అయిదు రోజుల పాటు వాయిదా వేశారు.

భారతీయ ఆటగాళ్ళు ఎప్రిల్ 5వ తేదిని ఢిల్లీ చేరుకొని ఎప్రిల్ 6వ తేదిని పాకిస్తాన్ వెళ్లుతారు. ఆ సమయంలో అయిదు వారాలపాటు పర్యటిస్తారు.

హైదరాబాద్ గెలుపు

కాలికట్ ఫుట్‌బాల్ పోటీలలో

కాలికట్, మార్చి 26 పేడిక్కడ పేట్ వాగీజీ ఆమర్సీ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటు మూడవ రౌండులో హైదరాబాద్ ఎలెవన్, డైనమోస్ పోర్ట్స్ క్లబ్ అనే పోలఘాట్ జట్టును 2-0 గోలులతో ఓడించివేసింది. అంతా యువకులేకల హైదరాబాదీ జట్టుకు అతిసులభంగా ఈ విజయం దక్కింది.

పోటీ ప్రారంభమైన మూడవ నిమిషంలో లెఫ్ట్ ఫుటీ ఒక గోలు, వాలవ నిమిషంలో సెంటర్ ఫార్వర్డ్ ఉస్మాన్ ఒక గోలు చేశారు. 22 వ నిమిషంలో ఉస్మాన్ ఇంకొక గోలు చేశారు.

బి. ఎన్. రైల్వే

త్రిచూర్ పోటీలు

త్రిచూర్, మార్చి 26. వాగ్లా మెమోరియల్ ఫుట్ బాల్ టూర్నమెంటులో కలకత్తా, బి ఎన్ రైల్వే టీము హైదరాబాద్ ఆర్సెనాల్ క్లబ్బుపై 2-0 గోలులతో గెలుకొంది. క్వార్టర్ ఫైనల్స్ చేరుకొన్నది.

హైదరాబాద్ వారు గోలు కొట్టే అవకాశాలు పెక్కింటిని జారవిడుచుకొన్నారు. కలకత్తావారు తమకువచ్చిన కొద్దిపాటి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు.

చిలకలూరుపేటలో పాఠశాల భవనం

చిలకలూరుపేట, మార్చి 19: రాగల్లు వరాక్ష్మమ్మ శ్రీ విద్యాసంఘం ఉన్నత పాఠశాలను హయ్యగా వెంకటరత్నమ్మ స్థాయికి పెంచే నిమిత్తం ఈ నెలాఖరులోగా రు 36 వేలు తీసుకు వచ్చినా ప్రభుత్వం ఆదేశించింది. అట స్థలానికి గుర్ వేలు మంజూరుచేస్తూ అంగీలో 3 వంతు గ్రాంటుగా ఇచ్చింది. భవనానికి రు 28600 మంజూరు చేస్తూ 3 వంతు ఇచ్చింది. తిరిమాడి దాతలు ఇస్తివారి ఇట్లు భవనంపై చెక్కుతారు నిర్మాణం ప్రారంభమైనది.

ఆస్పత్రిలో వైద్యురాలు

మండల కాంగ్రెసు తిరుపున ఒక రాయబారవర్గం హైదరాబాదు వెళ్ళి ఆరోగ్యమంత్రిని కలుసుకుని ఇక్కడ వైద్యురాలిని నియమించి స్త్రీలఆస్పత్రి నెలకొల్పాలని కోరింది.

చిలకలూరుపేట సబ్ తాలూకాగా చేయ లని మేజస్ట్రేటుగారు ఏర్పాటు చేయాలని రెవన్యూమంత్రిని విన్నవించారు.

గోదావరి వాణిజ్య సంఘ కార వర్గం

కాకినాడ, మార్చి 24 గోదావరి వాణిజ్య సంఘ నూతన కార్యవర్గానికి దగుడ ఛైర్మన్ ఎన్నిక యయ్యారు అధ్యక్షులు శ్రీ యు. వెంకటరత్నం. ఉపాధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణ కార్యదర్శులు శ్రీయుతులు ఎ. సుబ్బయ్య, బి. ఎస్. లక్ష్మణ్. స్వ. వి.

జాతి విచక్షణ జాత్యహంకారం

అగ్రరాజ్యాధినేతలు ఖండించాలని రాధాకృష్ణన్

బొంబాయి, మార్చి 26: పచ్చ అధినాయకుడు జాతివివక్షను, జాత్యహంకారాన్ని జాత్యాకాండను నిరోధించాలంగా ఖండించాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు.

అంతర్జాతీయంగా శాంతి కలకాలం నిలవాలంటే, అంతర్జాతీయ న్యాయం పై ఆధారపడవలసి ఉంటుందని అంతర్జాతీయ నోట్ల బింగులో ప్రసంగిస్తూ ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. ఈ న్యాయం అనేది కూడా జాతిపక్షపాతాలు, జాత్యహంకారం, వర్గవివక్ష, జాతి దేశాల మధ్యగల ఆర్థిక సాంఘిక అంతరాల విరుద్ధమైనవి తీసుకోవలసి వస్తాయన్నారు.

దేశంలో వివిధ భాషలు, భావాలు, జాతులు ఉన్నప్పటికీ ఆయా వర్గాల వారి సంస్కృతి ఒకే జాతి గా రూపొందించడమే భారతి విద్యాసంస్థల యొక్క పరమార్థమని అభిప్రాయం డా॥ రాధాకృష్ణన్ అభిప్రాయపడినారు.

ఇలాంటి అల్లర్లు ఆఫ్రికా, కాంగో, న్యాసాలాండ్. కెన్యాలలో జరుగుతుంటే ఉన్నాయనీ, ఇక దక్షిణ అమెరికాలో చెప్పుకు వచ్చేలు నిత్యకృత్యమనీ ఆయన అన్నారు.

వెర్వోర్డ్ అక్కడు

మేయర్ టన్ ట్రాన్స్‌వాల్, మార్చి 27:

ఇటీవలి అల్లర్లను పురస్కరించుకొని ఆఫ్రికనుపై విరోధ భావాలను రాయివద్దని దక్షిణాఫ్రికా ప్రధాని శ్రీ వెర్వోర్డ్ దేశంలోని శ్వేతజాతివారిని కోరారు. దక్షిణాఫ్రికాలోని నల్లజనం అందుకు అర్హులు కారంటూ, దేశంలో అన్ని ప్రాంతాలలోను ఉన్న నల్లజనాన్ని తొలగించి ఉన్నానని, వారి క్రమపద్ధతిలో ప్రవర్తిస్తారని, శాంతి కాముకులనీ ఆయన అన్నారు.

అవనిగడ్డ పాఠశాల వార్షికోత్సవం

అవనిగడ్డ, మార్చి 20: జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం ఇటీవల ఘనంగా జరిగింది. ఉదయపతాకం వందనంజరిగింది. పాయంత్రం శ్రీ కె. సూర్యప్రకాశరావు చేతిపనుల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ జి వెంకటకృష్ణయ్య అధ్యక్షతన సభ ఏర్పాటైంది. తమ శాలిద్వారు శ్రీ కె ఓంకారం తమ ప్రారంభోపన్యాసంలో విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకొనవలసిన అవసరాన్ని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాయసం సుబ్బారావు వార్షికనివేదికను సమర్పించారు. విద్యార్థి సంఘ నాయకుడు కె జి వేంద్రరావు విద్యార్థి సంఘ నివేదికను సమర్పించారు శ్రీయుతులు సూర్యప్రకాశరావు, కాకాని సరసింహరావు చలపాని సుబ్బారావు తదితరులు నేటి విద్యార్థిధోరణిని గూర్చి, విద్యార్థులు ప్రవర్తన గూర్చి ప్రసంగించారు. విద్యార్థులకు శ్రీయుతులు భావరాజు వరసింహారావు, జి. వి రరాఘవయ్య బహుమతులు పంచిపెట్టారు.

తదుపరి విద్యార్థులు విచిత్ర వేషధారణం, నంటివిపోయే కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయ సమితి కార్యదర్శి శ్రీ ఎస్. బసవయ్య వందన సమర్పణం చేశారు.

కొవ్వూరులో మెహర్ బాబా ఆలయం

కొవ్వూరు మార్చి 24: ఆంధ్ర మెహర్ మండలి అధ్యక్షులు డా॥ ధన పతిరావు అధ్యక్షతన ఇటీవల గోపాదక్షేత్రంలో శ్రీ మెహర్ బాబా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.

ఈ ఉత్సవం చూడటానికి వచ్చిన భక్తులకు శ్రీ కోదూరి కృష్ణారావు దంపతులు స్వాగతం చెప్పారు. శ్రీ బాబా వారి పటాన్ని పల్లకీలో ఉంచి మంగళ వాద్యాలతో పురవీధులలో ఊరేగించారు. సాయంత్రం శ్రీ కంభంపెట్టి నారాయణరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు దాసంటి సుబ్బారావు, తాడేపల్లి పుటుంబశాస్త్రి పాలలో జేటి రామలింగేశ్వరరావు, మంచం బుచ్చిలింగప్పకవి ప్రసంగించారు. ఆలయనిర్మాణానికి పూనుకున్న శ్రీ కృష్ణారావు దంపతులను, వారితో సహకరించిన శ్రీయుతులు ఎ. పత్తిరాజు, ఆర్. అప్పారావు ప్రభృతులను శ్రీ రాష్ట్రపతిరావు సత్కరించారు. బీదలకు అన్నదానం వస్త్రదానం చేశారు శ్రీమతి కాశ్యపీదేవి బాబా జీవితి చిత్రపటాలను గానంచేశారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు - ఉ॥ 7, మ॥ 1-50; సా॥ 7,
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8, మ॥ 1-30; సా॥ 9|

గురువారం. మార్చి 31

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6 40 భక్తి రంజని 7-15 విజయవాడవారి 7 45 సంగీతం 8 15 హిందూస్థానీ సంగీతం 8-30 హిందూస్థానీ సంగీతం

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 శ్రీ సంపాదకీయం (తెలుగు) 1-30 ఖయాల్ బిలావల్ 2 బిలావల్ 2-10 సా. వా 2 20 బిలావల్ 2 30 వాతావరణసూచన

పా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6 15 మరాఠీ భక్తి తలకు 7-15 గురూ పక్షము (తెలుగు) 7 31 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు గొల్లి 7-45 రాగం తానం పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-30 ఢిల్లీ సంగీతం రిలే 8-40 రాగం తానం పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-40 ఠుమ్రీ 9 15 ఉ. వా. 9 30 శాస్త్రీయ సంగీతం 9 45 ఎల్. ఎస్ శాస్త్రి వయోలిన్ 10 ఖయాల్ పర్ద్ కల్యాణ్ 10-30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(42 02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బిలావల్ 8-45

(30-86 మీటర్లు)

మ॥ 12 00 ఎ బిలావల్ 1. ఎ. మృణాళిని 1-30 ఎ బిలావల్ 2. కె పిటరాజన్ 2-30 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

పా॥ 6. ఎ బిలావల్ 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ బిలావల్ 9-15 ఎ. మృణాళిని 9-30 ఎ బిలావల్ 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857. 1. మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 వాద్య బృందము 6-40 భక్తి రంజని 7-15 ఎమ్. చిన్నబాలయ్య నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥

నిరాయుధీకరణ పర్యవేక్షణ సంస్థ

పశ్చిమ రాజ్యాలచే 10సూత్రాలపథకాలప్రతిపాదన

జెనీవా, మార్చి 28: ప్రాథమికసూత్రాలు అంగీకరించి నిరాయుధీకరణ చర్చల అమలు పర్యవేక్షణకు పశ్చిమ రాజ్యాలు నేడు దశ సూత్రపథకం ప్రతిపాదించినవి

ప్రాథమికాంశాల నిరాయుధీకరణ పథకానికి సంబంధించి ఈ వారం పశ్చిమదేశాల ప్రతినిధి డగ్లాస్ డిల్లాన్ ఇంగ్లీ ప్రతినిధి మార్క్విస్ ఫ్రాన్ చెస్కో క్వారోనీ ఈ పథకం ప్రతిపాదించారు. ఈ సమావేశంలో పదిహేనుగురు ప్రతినిధులు పాల్గొంటున్నారు.

నిరాయుధీకరణం మొదటి దశలో తిత్సంబంధమైన చర్యలు అమలు పర్యవేక్షణకు అంతర్జాతీయ సంస్థ నెలకొల్పాలని పశ్చిమ రాజ్యాలు సూచించినవి. ఆ సంస్థ బాధ్యతలు, విధులు నేడు ప్రతిపాదించిన పథకంలో వివరించబడినవి.

సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన ఉన్న మూడంచెల పథకంలో తులంటి అంతర్జాతీయసంస్థ స్థాపించాలని సూచనలేదు.

నిరాయుధీకరణ చర్యలు గురించి మొదట చర్చించాలా లేక పర్యవేక్షణ గురించి చర్చించాలా అన్న అంశం విషయమై ఉభయపక్షాలకు ఎప్పటినుంచో వివాదం ఇంకా పరిష్కృతం కాలేదని అధికారవర్గాలవారు చెప్పారు. అయితే ఈ వివాదం పరిష్కారం కాగలదని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

దశ సూత్రాలు

అంతర్జాతీయ పర్యవేక్షణ సంస్థ విధులు ఈ దశల వారీగా అమలు జరిగేటట్లు ఏర్పాటు చేయబడుతుందని అధికారవర్గాలవారు చెప్పారు:

(1) అంతరిక్షంలోనికి విడిచే ఉపగ్రహాల వివరాలు ముందుగా తెలుసుకొనడము: ప్రస్తుతం ఉన్న పరిశీలక కేంద్రాల సహాయంతో తిత్సంబంధమైన పరిశీలనలు చేకరించడము.

(2) యుద్ధ పరికరాలకు సాధారణ విమానపదాతి బలాలకు సంబంధించిన పరిశీలనలు సేకరించడానికి ఒక కేంద్రం నెలకొల్పడము.

(3) భూయుద్ధ బలాలను సాంప్రదాయక మైన యుద్ధ పరికరాలను తగ్గించి ఏర్పాటు అవుతున్నదీ పరీక్షించడము.

(4) అయోధ్యాన్ని రక్షిత వ్యయానికి సంబంధించిన పరిశీలనలు చేకరించడము, పరిగా ఉన్నది లేనిది పరీక్షించడము.

(5) క్షేత్రాన్వేషణల నిషేధానికి ఒప్పందం జరుగుతున్నదా లేదా అంతరిక్షంలో పరిభ్రమించే ఉపగ్రహాలను అనుమతులో ఉంచడానికి వాటి గమనం పరిశీలించడానికి తగిన వ్యవస్థ నెలకొల్పడము.

(6) ఖండాంతర క్షేపణుల ప్రయోగానికి ముందు అనుమానం సేకరించడము.

(7) యుద్ధానికి ఉపకరించే అణువు పదార్థాల ఉత్పత్తి తగ్గించే ఏర్పాట్లు క్రమంగా అమలు జరిగేటట్లు చూడడానికి తగు వ్యవస్థ నెలకొల్పడము.

(8) ప్రస్తుతం ఉన్న నిలవలలో నుంచి అలాంటి అణువు పదార్థాలను శాంతి ప్రయోజనాలకు విడుదల చేసే ఏర్పాటు పర్యవేక్షించడము.

(9) గణనీయంగా అయుధ భారం తగ్గించి నిరోధించే నిమిత్తమ ప్రపంచ నిరాయుధీకరణ సంధికి సంతకం చేసే దేశాలు దళాల సైనిక బ్యూల వ్యవస్థకు ఒక కార్యక్రమం రూపొందించడము.

(10) తరువాతి దశలలో కూడా యుద్ధ పరికరాలు సాయుధబలాలు తగ్గింపు పర్యవేక్షించి, అకస్మాత్తుగా దాడి నిరోధానికి పరిశోధన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడము.

ఇవి కేవలం పర్యవేక్షణను మాత్రమే దృష్టిలో ఉంచుకొని సూత్రాలు కాగా నిరాయుధీకరణ చర్యల ప్రస్తావనను పశ్చిమరాజ్యాలు విడిగా చేపట్టి యోచిస్తున్నట్లు ప్రతినిధి జోరిన్ పునరుద్ఘాటించారు.

ప్రస్తుత పర్యవేక్షణతో కూడిన సమగ్ర నిరాయుధీకరణ పథకం ఇప్పుడు ఆమోదించడం సాధ్యం కాదు అని సోవియెట్ ప్రతినిధి జి. జె. జోరిన్ వ్యాఖ్యానించారు.

చైనా-భారత వివాదాలు

స్నేహపూర్వక పరిష్కారం: నేపాల్ ప్రధాని ఆశాభావం

కాఠ్మాండు, మార్చి 27: కమ్యూనిస్టు చైనాలో ఎన్నోరోజులు గడిపి పర్యటించి, స్వదేశానికి తిరిగి వచ్చిన నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్వదేశంలో జరిగినన్ని చైనా-భారత ప్రధానుల సమావేశాలు ఉన్నాయనీ, సరిహద్దు వివాదం ఎడబాటు విషయంగా పరిష్కారం కాకపోయినా లేదా పూర్తిగా సమగ్ర పరిష్కారమార్గానికి దారితీయకపోయినా సమస్యకంతా తగిన పరిష్కారం కనుగొనగలమని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. అయితే తాను చైనా కమ్యూనిస్టు నాయకులతో జరిపిన సమాలోచనల సందర్భంలో చైనా భారత సరిహద్దుల వివాదం చర్చకు రాలేదన్నారు.

హాంకాంగ్ నుంచి విమానంమీద గత రాత్రి ఇక్కడికి వచ్చిన శ్రీ కొయిరాలా, నేపాల్ చైనాలమధ్య జరిగిన సరిహద్దుల ఒప్పందపత్రం, త్వరలో జరగనున్న నెహ్రూ-చౌ సమావేశంలో చర్చకు "పూర్వగాథగా" తోడ్పడగలదని విలేకరులతో చెప్పారు.

నేపాల్ తన సరిహద్దులను గురించి ఏ సందర్భంలోనూ అంగీకరించి చెందలేదంటూ చైనాతో ఇప్పుడు జరిగిన ఒప్పందానికి ఇకముందు ఎలాంటి అందోళనకూ అవకాశం ఉండకపోవచ్చని కమ్యూనిస్టు ప్రకటించారు. చైనా ప్రయోగం ద్వారా మీరు కోరుకున్నదేమిటి? సాధించగలిగినదా అని ఒక విలేకరి ప్రశ్నించగా తాను సిద్ధంగా ఫలితాలను సాధించినప్పుడే భారతదేశానికి వెళ్లి లేదన్నారు. నేపాల్-చైనాలమధ్య సరిహద్దు వివాదం లేదనీ, చైనానుంచి ఎలాంటి హామీని కోరలేదనీ, నేపాల్ భూభాగాల కోసం కూడా వాగ్దానాలు లేదనీ ఈ ప్రకటనలు సరిగా అవసరం లేకపోయిందని వివరించారు.

చైనా కమ్యూనిస్టు నాయకులతో సంభాషణలతో తమ దేశం ఆభివృద్ధికి కాంతి అవసరమని, తమ దృష్టి తమ సరిహద్దులను దాటిపోవడం లేదని చెప్పారన్నారు. చైనా పాలకులు సంప్రదాయ పద్ధతిగా పువ్వు మాదులను గురించి చాలకే ఏకాంత ప్రాయానికి వచ్చారని, ఆత్మీయ భేదం వున్న చోట త్వరలో నిశ్శబ్దం వచ్చేస్తున్న పరస్పర సహకారాన్ని పరిపుష్టం చేసి పరిష్కరించగలరని ఆశ వ్యక్తం చేశారు.

దక్షిణాఫ్రికా హత్యాకాండకు లోక సభ నిందన

ఏకగ్రీవంగా తీర్మానం: సమితి జోక్యానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 28: దక్షిణ ఆఫ్రికా పోలీసులు జరిగిన "దారుణమైన సంఘటనలకు" విచారాన్ని వ్యక్తంచేస్తూ, ఆఫ్రికా ప్రజలకు తన సానుభూతిని తెలియజేస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానాన్ని లోకసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సంఘటనలపట్ల తన తీవ్రనిరసనాభావాన్ని వ్యక్తంచేయడానికిగాను సభవారు రెండునిముషాలపాటు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

ఏకగ్రీవంగా ఆమోదించబడిన తీర్మానం సభవారు ఈ తీర్మానంపై 80 నిముషాల సేపు చర్చ జరిపారు. ప్రధాని శ్రీ నెహ్రూతో పాటు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. ఎ. డాంగే, ప్రజా సోషలిస్టు నాయకులు నాథ్ పై, కృపలానీ, గణతంత్ర పరిషత్తు నాయకులు శ్రీ కె. దేవ్, సోషలిస్టు పక్షనాయకులు శ్రీ బజ్ రాజ్ సింగ్ మరియు పాల్గొని దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాన్ని జాతి వివక్షత విధానాన్ని నిశితంగా ఖండించారు.

దక్షిణ ఆఫ్రికాలో జరుగుతున్న సంఘటనలన్నీ మిత్రరాజ్య సమితి, దాని సభ్యదేశాలకి, జాతిపక్షపాత ప్రభుత్వాలకు విరుద్ధంగా వున్నాయని ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో అన్నారు. ఈ పక్షపాత ప్రభుత్వాలకు తీవ్రమైన వ్యతిరేక భావాలు వున్నప్పటికీ, కొన్నిసార్లు ఈ తీర్మానములో కటువుకి తనం లేకుండా చేశామని వివరించారు.

పార్లమెంటు హుందాతనాన్ని మనస్సులో ఉంచుకొని, మరికొన్ని పదజాలాన్ని ప్రయోగించామన్నారు. కొంతవరకు ఇది దక్షిణాఫ్రికా అంతర్గత వ్యవహారంగా వున్నప్పటికీ, దీని పరిణామాలు కేవలం ఆఫ్రికనులకు మాత్రమే కాక, ప్రపంచ ప్రజలందరికీ వర్తించేవిగా వున్నాయని చెప్పారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానికి దారితీయించిన జాతి జర్మనీ అనుసరించిన జాత్యహంకార విధానానికి దక్షిణ ఆఫ్రికా ఇప్పుడు అనుసరిస్తున్న దానికి తగు పోలిక తెస్తూ ప్రధాని యిలా అన్నారు:

"ఈ విధానాన్ని సిద్ధాంతరీత్యా ఆమోదించి, కఠినంగా అనుసరిస్తున్నదిగా ఆఫ్రికా ప్రభుత్వం, దీనికి ఆమోదించడం లేదా అల్లాడడము నేది దక్షిణ ఆఫ్రికా కు గాక, ప్రపంచానికి సవాలు కలిగించే విధానాలకు దారి తీస్తుంది. ఈ విధానం తప్పని సరిగా మహా ప్రమాదానికి దారితీయగలదు. ఈ సమస్య మానవజాతి సంతతిని రెండువిభిన్నమైన సంఘర్షణలు కుంటున్న వర్గాలుగా ఇప్పటికే విభజించింది. ఇక ముందు ఇంకా విభజిస్తుంది. ఇది ఇంకా ముదిరితే, ప్రపంచ వ్యాపితమైనయుద్ధం జాతుల సంఘర్షణను తెచ్చి పెడుతుంది" కనక ఈ సమస్యపట్ల సమితి జోక్యం చేసుకోవడానికి ప్రయత్నాలు చేయవలసి వుంటుందన్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులు పెక్కురు, "దారుణమైన హత్యాకాండను" "భీతి" హత్యలను "మానవత్వపు జాగిన అవమానాన్ని" ఖండింపజేయడానికిగాను, విశ్వరాజ్య సమితి ఆయన పరచడంలో భారతదేశం తగిన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే తీర్మానాన్ని బలపరుస్తూ ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం పొందిన విమోచన యుద్ధాలలో అంతర్భాగంగా ఆఫ్రికాలో రంగు జాతుల పోరాటం సాగుతున్నదన్నారు. ఈ పోరాటాలద్వారా ఆసియారాజ్యాలు అశేషం విమోచనం పొందినవంటూ "ఇప్పుడు విమోచనజ్వాల ఆఫ్రికాను చుట్టముట్టింది. కాని మామూలుగానే సామ్రాజ్యవాద పాలకవర్గాలు ఈ జ్వాలల శిఖిని తక్కువగా అంచనా వేయడం, వానికి లొంగాలకి గురింపు రాలేదని అనుకోవడం కనిపిస్తున్నదనీ" అన్నారు.

ప్రజాసోషలిస్టు నాయకుడు అచార్య కృపలానీ "ఈ సంఘటనలు మనకు కోపాన్ని గమనంగా రప్పించవలసినవి. కాని మనకెప్పుడు ఆవేశకరంగా అలోచన అవసరం." అన్నారు. వాక్కులతో ఎంతగానో అభివృద్ధి చెందవలసి గోప్పగా చెప్పకూడదన్నారు. ఇంకా అటువంటివి మనవారు వ్యవహరిస్తున్నారన్నారు.

ఆంగ్లో-ఇండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ అంథోనీ, దక్షిణ ఆఫ్రికాలోని సంఘటనలు "మానవికి ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి సవాలుగా వున్నాయి" అంటూ పశ్చిమ ప్రజాస్వామిక దేశాలు, తెల్ల జాతి ఆధిక్యం, తెల్లజాతి జాగరితత్వానికే ప్రమాదకరమైన సిద్ధాంతాన్ని ఆమోదించడం జరిగినే, ఇవి వారి అంతిమ ఘట్టానికి దారితీస్తుంది" అని హెచ్చరించారు.

శ్రీ పతి పకెపరిషద్ (గణతంత్ర) విశ్వరాజ్య సమితి జోక్యం అవసరమని. ఇంగువ భారతదేశం చొరవ తీసుకొని కృషి చేయాలని కోరారు.

శ్రీ బజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు) తీర్మానం "దప్పు"గా వుందని అసంతృప్తిని ప్రకటించారు. దేశంలో వున్న తీవ్రమైన భావాలను ఈ తీర్మానం ప్రతిబింబించడం లేదన్నారు.

శ్రీ డి. కె. కిశ్వర్ (కాంగ్రెసు): దక్షిణ ఆఫ్రికాలో జరిగిన సంఘటనలు అందరికీ ఒక హెచ్చరికగా వున్నాయని ఆఫ్రికా ప్రజలలో పెరిగిపోయిన ఉద్రేకానికి ఇది నిదర్శనమని చెబుతూ "ప్రజలలో ఒక రకమైన ఆలోచిక్కారభావం పెరిగిపోతోందని అనుకోవడం ఎల్లకాలం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.

శ్రీ కె. ఎం. ఇరానీ (స్వతంత్ర-మైనారిటీ) యూరోపియన్ జాతివర్గం ఆధిపత్యంలోని ఆఫ్రికా ప్రతిత్వం పోగొట్టబడ్డ అనంతరం వారిని మొత్తంగా తుడిచి పెట్టాలని ప్రయత్నిస్తున్నారన్నారు. యీ పద్ధతి భారతదేశం కామన్వెల్త్‌నుంచి వైదొలగడానికి కారణమయినదన్నారు. జాతి వివక్షత విధానానికి వ్యతిరేకంగా తీవ్ర చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధపడాలని కోరారు. కామన్వెల్త్ ప్రధానుల పరిషత్తులో జాతివివక్షత విధానాలను ఖండించేటట్లు ప్రజాసోషలిస్టు పక్షనాయకుడు శ్రీ హీమ్మత్‌భాయి (బొంబాయి) సూచించారు. భారతజాతి పితా మహాత్మా గాంధీ, ఆఫ్రికాలో తన భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రారంభించినందుకు రెండు దేశాల ప్రజలమధ్య అవినాభావ సంబంధం కలదని పోలాయి స్వతంత్ర పక్షనాయకుడు శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ చెప్పారు. ప్రజల మధ్య అన్నిరకాల సంబంధాలను తొలగించాలని రిపబ్లికన్ నాయకుడు శ్రీ ఎన్. శివరాజ్ చెప్పారు.

ఉగాది దీక్ష

హైదరాబాదు, మార్చి 28: సస్యనామ సంవత్సరమును అశుభకరమైనదిగా పేర్కొనుటకు గాను మొగిలిచర్లగ్రామంలో పేరుపాలెంగారు క్రియాదీక్షతో శ్రీగణపతిని ప్రతిష్ఠించారు. పశ్చిమ గోదావరిజిల్లా పేరుపాలెం గ్రామస్థులు ఉగాదినాడు దీక్ష పూనారు. మూడేళ్లు అయిదుగురు సంతి పంతులు దీక్షా దీక్షితులను పడ పులకాశమంత్రి శ్రీ యం. సత్యం రాజుకు మహాభాగ్యం భారత సేవాక్ సమాజం కన్వీనర్ శ్రీ ఎ. వెంకట్రాయుడు అందజేశారు.

ఈ కృషికి గ్రామస్థులను అభినందించి ప్రభుత్వం మంత్రి ఈ కార్యక్రమం అమలుకు రెండు లక్షలు ఇస్తే స్థానిక మంత్రి హామీ ఇచ్చారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, మార్చి 29: గత వర్షగు శ్రీ భీమవరపు వారి అల్వాల్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వాలకు హాజరయ్యారు.



రెయిన్‌బో సిరా
మీ వ్రాతకు అందము కూర్చును
రెయిన్‌బో ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్
2/2 A, ఆర్మీనియన్ స్ట్రీట్, కలకత్తా-1.
IPB/RS

Radios that will Steal any woman's heart

మాడల్ 5661 7 వాల్వు, 6 వేవ్ బ్యాండ్, బ్రైట్‌నెస్ మాడర్ హెడ్, 10½" అంతాకారం అధిక విస్తృతం, రమైన మాగ్నెట్ సమానా లౌడ్‌స్పీకరు, ఇండియాఅంతట వెలరు 495 వికరం (బ్యాటరీ లేకుండా)
మాడల్ 5168 ఏ.సి. మెయినుపై
మాడల్ 5268 ఏ.సి. లేక డి.సి. మెయినుపై
